


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 12-12-2023 సంపుటి : 06 సంచిక : 93 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఫిబ్రవరిలో ఎన్నికలు..!!



విజయవాడ, డిసెంబర్ 11,( విభారె) సార్వత్రిక ఎన్నికలు ఒక నెల ముందే ఎన్నికలు పెట్టే ఆలోచనలో కేంద్ర ఎన్నికల సంఘం ఉందని.. దీనికి బీజేపీ మద్దతు కూడా ఉందని జోరుగా ప్రచారం ప్రారంభవ ుయింది. ఇలా పెట్టే అవకాశం ఉందని చెప్పుకోవడానికి రాజకీయ పరమైన , నిర్వహణ పరమైన కారణా లు స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి. అందుకే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఎన్నికలు ఏప్రిల్ లో ఉంటాయని రిలాక్స్ అవమాకం దని.. ఫిబ్రవరిలోనే ఉండవచ్చని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల కోసం దాదాపుగా పూర్తి చేసింది. రిటర్నింగ్ ఆఫీసర్లను నియామకం దగ్గర్నుంచి ఈవీఎంలను నియోజ కవర్గాలకు చేర్చడం వరకూ అన్ని పూర్త యిపో యాయి. పార్లమెంట్ ఎన్నికల తో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిషా వంటి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలుకూడా జరగాల్సి ఉంది. వాటికీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇక ఎన్నికల నిర్వహ ణకు చివరి సన్నాహం అయిన ఓటర్ల జాబితాను అప్ డేట్ చేసే ప్రక్రియ కూడా ఊపందుకుంది. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, ఓటర్ల ఫొటోల మార్పుల కోసం ఈ నెల 20 నుంచి జనవరి 5 వరకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. 2024 జనవరి 6న ముసాయిదా ఓటర్ల జాబితా, జనవరి 8న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. 2024 జనవరి ఒకటో తేదీ వరకు 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం వెల్లడించింది. అంటే జనవరి మొదటి వారం కల్లా పూర్తి స్థాయిలో ఓటర్ జాబితాలు రెడీ అయిపోతాయన్న మాట. ఇక ఎన్నికల సన్నాహాలు పూర్తయినట్లే. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడానికి రెడీగా ఉన్నట్లే. సాధారణంగా 2019 సార్వత్రిక ఎన్నికలకు మార్చి పదో తేదీన షెడ్యూల్ విడుదల అయింది. మొత్తంగా ఎనిమిది విడతల్లో పోలింగ్ జరిగింది. జూన్ లో కౌంటింగ్ జరిగింది. ఇంత సుదీర్ఘమైన ప్రక్రియపై విమర్శలువచ్చాయి.అందుకేఈసారి ఎన్నికల సంఘం.. నాలుగైదు విడతల్లోనే పూర్తి చేయాలని అనుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనికి బీజేపీ కూడా అనుకూలంగానే ఉందంటున్నారు. బీజేపీ ఇప్పుడు జోష్ మీద ఉంది.మూడుహిందీరాష్ట్రాల్లోవిజయంతో హిందీ బెల్ట్ లో తిరుగులేదని మరోసారి నిరూపతమయిందని.. ఆ వేడి తగ్గక ముందే ఎన్నికలకు వెళ్తే ఎలాఉంటుందాఅని బీజేపీ పెద్దలు ఆలోచిస్తున్నారని అంటున్నారు. రాజకీయ పరంగా ఫిబ్రవరిలో షెడ్యూల్ రీలీజ్ చేసి .. రెండు నెలల్లో ప్రక్రియ పూర్తి చేస్తే ఎక్కువకాలం ఎన్నికలను ఉండదన్న అభిప్రాయంతో ఉన్నారంటున్నారు. బీజేపీ పెద్దలు ఈ విషయంలో సీరియస్ గా ఆలోచిస్తున్నారని కూడా ఢిల్లీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరిలోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి.. మార్చి లేదా ఎప్రిల్ నాటికి పూర్తి చేయడానికి పాలనా పరమైన కొన్ని ప్లస్ పాయింట్స్ కూడా ఉన్నాయని చెబుతున్నారు. ఫిబ్రవరిలో ప్రారంభిస్తే.. ఎండలు ముదిరే అవకాశం ఉండదు. అదే సమయంలో వివిధ రకాల పరీక్షలకు ముందే ప్రక్రియ పూర్తయిపోతుంది. అదే మార్చిలో షెడ్యూల్ ఇస్తే.. పరీక్షలు కూడా ఎఫెక్ట అవుతాయి సాధారణంగా దక్షిణాదిలో మొదటి విడతలోనే ఎన్నికలు పెట్టేస్తారు. గత ఎన్నికల్లో మొదటి విడతలోనే ఎన్నికలు జరిగాయి. మార్చి పదోతేదీన ఎన్నికల షెడ్యూల్ వస్తే ఏప్రిల్ మొదటి వారంకల్లా పోలింగ్ పూర్తయిపోయింది. కౌంటింగ్ కోసం రెండు నెలలు ఆగాల్సి వచ్చింది. అందుకే?.. ఫిబ్రవరి?ల పెడితే.. ఓ వైపు ఎండల నుంచి రక్షణ.. మరో వైపు విద్యార్థుల పరీక్షలకు ఇబ్బంది లేకుండా పనిపూర్తి చేయవచ్చని అనుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు ఫిబ్రవరి ఎన్నికలకే రెడీ అవుతున్నాయి. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడే ముగిశాయి. గెలిచిన పార్టీకి కాస్త అడ్వాంటేజ్ ఉంటుంది. అసెంబ్లీ టిక్కెట్ల ఖరారు సమయంలోనే పార్లమెంట్ అభ్యర్థుల్ని దాదాపుగా ఖరారు చేసుకున్నారు. పైగా అధికారంలో ఉంది కాబట్టి.,. సన్నాహాలు మామూలుగానే ఉంటాయి. ఇక బీఆర్ఎస్, బీజేపీకూడా ఎక్కువ ఆలస్యం ఉండకూడదని.. ఎంత తొందరగాపూర్తయిపోతే అంత మంచిదని అనుకుంటున్నాయి. ఇక ఏపీలో ఎన్నికలపై .. టీడీపీ, జనసేన కూటమి పూర్తిగా సిద్ధమయింది. జగన్మోహన్ రెడ్డి కూడా వైసీపీని సిద్ధం చేస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక కసరత్తును కూడా ఓ కొలిక్కి తెచ్చారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చినా అన్ని పార్టీలు రెడీగా ఉన్నట్లే.

# ఆర్టికల్ 370పై సుప్రీం కోర్టు సంచలన తీర్పు..



న్యూఢిల్లీ: ( విభారె) ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు సంచలన నిర్ణయం వెలువరించింది. కేంద్రం నిర్ణయంపై తమ అభిప్రాయాన్ని ఐదుగురు జడ్జిలు చదువుతున్నారు. ఐదుగురు జడ్జిల్లో ముగ్గురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఆర్టికల్ 370పై కేంద్రం నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. తీర్పును చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ చదివి వినిపిస్తున్నారు. భారతదేశంలో కాశ్మీర్ విలీనమై ఉన్నప్పుడు ప్రత్యేక హోదాలేవీ లేవు అని తెలిపారు. కాశ్మీర్ కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని వివరించారు. మిగతా రాష్ట్రాలకు జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక తేడాలేవీ లేవు అని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది సుప్రీం కోర్టు.రెండు ఉద్దేశాల కోసమే ఆర్టికల్ 370 నాడు ఏర్పటైందని తెలిపింది. అవి కూడా తాత్కాలిక అవసరాలే అని తీర్పులో పేర్కొంది. దేశంలో మిగిలిన రాష్ట్రాలతో జమ్మూ కాశ్మీర్ సమానమని తేల్చింది. కేంద్రం ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం రాజ్యాంగబద్ధమైనదే అని చెప్పింది. నాటి ప్రత్యేక పరిస్థితులు, యుద్ధం కారణంగానే ఆర్టికల్ 370 రూపొందించినట్లు వివరించింది. ఆర్టికల్ రద్దు వెనకాల ఎలాంటి దురుద్దేశం లేదని తేల్చి చెప్పింది. ఇది తాత్కాలిక ఏర్పాటే తప్ప శాశ్వతం కాదని తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని అన్ని హక్కులు జమ్మూ కాశ్మీర్ కు వర్తిస్తాయి. లడఖ్ ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయడానికి అనుమతిస్తున్నామంటూ సీజేఐ తెలిపారు. జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2024 సెప్టెంబర్ 30లోపు జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్ లలో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. దీనిపై పిటిషనర్లు వేసిన వాదనలన్నింటినీ తోసి పుచ్చింది ధర్మాసనం.సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రధాన సుప్రీం కోర్టు న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆగస్టు 5, 2019న పార్లమెంటు తీసుకున్న నిర్ణయాన్ని సరైనదని అంగీకరించింది. ఈ నిర్ణయాన్ని జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రజలకు ఆశాజనకంగా ఉ ండటమే కాకుండా.. వారి పురోగతికి, ఐక్యతకు దోహదపడుతుందని తాను భావిస్తున్నట్లు ప్రధాన మంత్రి ట్విట్టర్ లో పేర్కొన్నారు.భారతీయులందరూ ఎంతగానో ఆచరించే ఐఖ్యత అనే భావానికి సుప్రీంకోర్టు తీర్పు మరింత బలం చేకూర్చిందని ప్రధాని మోదీ అన్నారు. అంతే కాకుండా, ఈ ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను సాకారం చేయడంలో ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఆర్టికల్ 370 కారణంగా కష్టాలను ఎదుర్కొన్న సమాజంలోని అత్యంత బలహీన, అట్టడుగు వర్గాలకు ప్రగతి ప్రయోజనాలు చేరేలా చూడాలనేది ప్రభుత్వ సంకల్పం అని రాసుకొచ్చారు. ఈ నిర్ణయం కేవలం చట్టపరమైన ప్రకటన మాత్రమే కాదని, ఇది ఒక ఆశా కిరణానికి ప్రతీక అని, ఉజ్వల భవిష్యత్తును మార్గాన్ని సుగమం చేస్తుందని దృఢమైన భారతదేశాన్ని నిర్మించాలనే తోర్పడుతుందన్నారు.

# మంగళగిరి ఎమ్మెల్యే పదవికి ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) రాజీనామా



గుంటూరు: మంగళగిరి ఎమ్మెల్యే పదవికి ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) రాజీనామా చేశారు. సోమవారం ఏపీ అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి వెళ్లిన ఆయన తన రాజీనావమా లేఖను నవమర్పించారు. వ్యక్తిగత కారణాలతోనే ఆయన తన ఎమ్మెల్యే పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేస్తున్నట్లు స్పష్టత ఇచ్చారు."స్పీకర్ కార్యాలయంలో రాజీనామా లేఖను ఇచ్చా. నా రాజీనామాను ఆమోదించాలని కోరాను. వ్యక్తిగత కారణాలతోనే వైఎస్సార్‌సీపీకి రాజీనావమా చేస్తున్నా. 2014 నుంచి రెండుసార్లు మంగళగిరి నుంచి పార్టీ తరపున ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు. నీతి నిజాయితీతో ధర్మంగా శాసనసభ్యుడిగా పనిచేశా" అని తెలిపారాయన... 1995 నుంచి రాజకీయాల్లో ఉన్నా అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ కోసం పనిచేశా. 2004లో కాంగ్రెస్ నుంచి సత్తెనపల్లి సీటు ఆశించాను. కానీ కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదు. 2009లో పెదకూరపాడు సీటును ఆశించాను. కానీ దక్కలేదు. రెండు సార్లు సీటు రాకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేశా" ఆయన గుర్తు చేసుకున్నారు.

# జగనన్నకు చెబుదాం - స్పందనకు 159 అర్జీలు:
## జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 11. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు జిల్లాలోని వివిధ నలమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 14న కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జరిగిన నష్ట వివరాలపై సంపూర్ణ నివేదికలు సిద్ధం చేసి కేంద్ర బృందానికి వివరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు కాలేజీ, విద్యాసంస్థల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ జిఈఆర్ 100 శాతం సర్వేపై పూర్తిస్థాయి దృష్టి పెట్టి బడీఈడు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.నంద్యాల జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తోందని ఈ మేరకు జిల్లా అధికారులందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరింత ఉత్సాహంతో పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఇకనుండి ప్రతి సోమవారం రెండు డిపార్ట్మెంట్లు ప్రజలు అసంతృప్తి చెందిన అంశాలు, రీఓపెన్ అయిన కేసులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్నకు చెబుదాం - స్పందన ఈకేవైసీ పై శాఖల వారీగా వారం వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. వేలిముద్రలు,ఐరిష్ పడని వారికి సంబంధిత ఎంపీడీవో, తాసిల్దార్ నుండి డేటా కలెక్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 159 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# జిల్లాలో వైఎస్సార్ లా నేస్తం ద్వారా
# 98 మంది రూ.29.40 లక్షల లబ్ది




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 11-కొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించి యువ న్యాయవాదులు వారి వృత్తిలో స్థిరపడే వరకు జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ 'వైఎస్సార్ లా నేస్తం' ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృత్తిపరంగా యువ న్యాయవాదుల ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా వైఎస్సార్ లా నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 98 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు రు. 5 వేల చొప్పున 29.40 లక్షల రూపాయల ఆర్థిక సహాయ పంపిణీని నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆళ్లగడ్డ నియోజకవర్గానికి సంబంధించి 18 మంది లాయర్లకు రూ.5.40 లక్షలు, బనగానపల్లె నియోజకవర్గంలో 18 మందికి రూ.5.40 లక్షలు, డోన్ నియోజకవర్గంలో 15 మందికి రూ.4.50 లక్షలు, నందికొట్కూరు నియోజకవర్గంలో ఇద్దరికి రూ.60,000 లు, నంద్యాల నియోజకవర్గంలో 37 మందికి రూ.11.10 లక్షలు, పాణ్యం నియోజకవర్గంలో ఒకరికి రూ.30,000 లు, శ్రీశైల నియోజకవర్గంలో 7 మందికి రూ.2.10 లక్షలు చొప్పున మొత్తం 98 మంది యువ లాయర్ల కు రూ.29.40 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ వివరించారుఅనంతరం లబ్ది పొందిన యువ లాయర్ల కు 29.40 లక్షల విలువ గల చెక్కును అతిథులు అందచేశారు.

# సంపాదకీయం

మంగళవారం 12-12-2023

## 370 రద్దుపై సుప్రీం తీర్పుతో బలం

కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును సుప్రీం సమర్థించడం ఓ చారిత్రాత్మక తీర్పుగా గుర్తించాలి. పార్లమెంట్ నిర్ణయాన్ని వ్యతిరేకించలేదమని, ఇది దేశ ప్రయోజనాలకు సంబంధించిన వ్యవహారంగా సుప్రీం భావించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ వైవి చంద్రచూడ్ నేతృత్వంతోని ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం రద్దు చేయడంపై జోక్యం చేసుకోలేమని తెలిపింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఆర్టికల్ 370 రద్దుపై పార్లమెంట్ నిర్ణయాన్ని కొట్టి పారేయలేమని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. ఇది రాజ్యాంగబద్ధ నిర్ణయమేనని ప్రకటించింది. ఈ క్రమంలో దీనిపై కేసులు వేసినవారు, అధికారంలోకి వస్తే మళ్లీ 370 ఆర్టికల్ తెస్తామన్న వాళ్లు కళ్లు తెరవాలి. దేశంలో ఓ ప్రాంతాన్ని వేరుగా చూపడం ద్వారా ఇన్నాళ్లూ ముఫ్తీలు, అబ్దుల్లాలు కాశ్మీర్ సంపదను దోచుకున్నారు. లక్షలమంది హిందువులను ఊచకోత కోసినా కిమ్మనకుండా ఉన్నారు. హిందువులను మతమార్పిళ్లతో హింసించారు. ఉగ్రవాదులను ప్రోత్సహించారు. చరిత్రను మరచిన నేతల కారణంగా కాశ్మీర్ రావణకాష్టంగా రగిలింది. ప్రత్యేక ముసుగులో జరగరాని అకృత్యాలన్నీ జరిగాయి. ఈ క్రమంలో అక్కడ ఆర్టికల్ 370ని ఎత్ఇవేస్తూ...పార్లమెంట్ నిర్ణయం తీసుకుంది. దీనిని వ్యతిరేకిస్తూ సుప్రీంలో కేసులు వేసారు. తాజాగా సుప్రీం దర్మాసనం తీర్పుతో కాశ్మీర్ నేతలు కళ్లు తెరవాలి. ఇకపోతే ఆక్రమిత కాశ్మీర్ విషయంలో నెహ్రూతో పాటు ఆ తరవాత వచ్చిన ప్రభుత్వాలన్న తప్పులమీద తప్పులు చేశాయి. పాక్‌తో యుద్ధ సమయంలో ఆక్రమిత కాశ్మీర్ అంశాన్ని ప్రాస్తావించి ఉంటే పరిస్థితి మరోటా ఉండేది. ఇటీవలే పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా ఆక్రమిత కాశ్మీర్‌పై కీలక ప్రకటన చేశారు. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని అన్నారు. ఇప్పటికే ఆలస్యం జరిగిందన్నారు. ఇకదీనిపై చర్యలకు పూనుకోవాల్సి ఉంది. మరోవైపు ఆర్టికల్ 370 ఎత్తేశాక కాశ్మీర్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో కాశ్మీర్ విషయంలో ఇక తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు పోరాడుతున్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగాగళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని అమిత్ షా చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కావాలి. అలాగే ఇక్కడి ఉప్పు తింటూ పాక్ పాడుతున్న ముఫ్తీలు, అబ్దుల్లాలను రాజకీయంగా ఏకాకి చేయాలి. దేశంలో వారికి స్థానం లేకుండా చేయాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంతకాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని భారత్ పదేపదే స్పష్టం చేస్తూనే...పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేస్తున్నారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పైనే ఉంటాయని గతంలోనే కేంద్రరోణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా స్పష్టం చేశారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండ బద్దలుకొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ పన్నిన కుట్రలను ఇక ఎంతమాత్రం సహించరాదు. 370 రద్దు తర్వాత ఇప్పుడు ప్రజలు తమ జీవితకాలంలోనే పీవోకే భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న సానుకూల ప్రయత్నాలను మొదలు పెట్టాలి. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. 370 ఆర్టికల్ రద్దు చేశాక రాష్ట్రంలో సానుకూల దృక్పథంతో అభివృద్ధి జరుగుతోంది. అయితే అధికారంలోకి రాగానే దీన్ని పునరుద్దరిస్తామని కాంగ్రెస్ నిస్సిగ్గుగా ప్రకటించింది. ఇందుకు కొన్ని పార్టీలు వంతపాడాయి. ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకుంటున్నారు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు గత కొన్నేళ్లుగా కేంద్రం తీసుకుంటున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. పాక్ ప్రత్యక్ష,పరోక్ష చర్యలతో కాశ్మీర్ శాంతిని అడ్డుకుంటోంది. ఉగ్రమూకలను ధ్వంసం చేస్తే పాక్ యుద్దానికే తెగించింది. ఈ దశలో ఇక గట్టి నిర్ణయంతో ముందుకు సాగడమే మంచిది. పాక్ తీరును నమ్మడానికి లేదు. అందుకే ఇక ఈ సమస్యను తీవ్రంగానే గుర్తించి ఇదే అవకాశంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో భాగంగా చేసే యత్నాలు ఆరంభించాలి.

# పేద ప్రజలను అన్ని విధాల ఆదుకుంటాం



**- అశ్వరావుపేటలో గుడిగాలి పర్యటన చేసిన జారే**
**- వరద బాధితులకు భరోసా**

అశ్వారావుపేట, డిసెంబర్ 11 పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటాదని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం నాడు ఆయన నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రమాణ స్వీకారం తర్వాత గండుగులపల్లి లో తన స్వగృహానికి వచ్చిన ఆయన అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలను కలుసుకున్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను పోరాడేందుకు ప్రజా క్షేత్రంలో ఉంచిన నన్ను..మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికైన తర్వాత మొట్టమొదటి సారిగా నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేట లో అడుగుపెట్టిన అనంతరం నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సాయి శక్తులు అన్ని విధాలుగా కృషి చేస్తానని ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా అశ్వరావుపేటలోని పంచాయతీ కార్యాలయం సమీపం లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించే మహిళలకు బస్సు సౌకర్యాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలతో పాటుగా ఎమ్మెల్యే జారె ప్రయాణం చేశారు. బస్సులో మహిళలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలను అన్నింటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తామనిమాట ఇచ్చారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జారి పాల్గొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయలకు పెంచిందని తెలియజే శారు. ఈ పథకం ద్వారా రోగులు సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఆరోగ్యశ్రీ లో కొన్ని రోగాలకు మాత్రమే ఉన్నందున మరి ఇంకా కొన్ని రోగాలు పెంచి మరింత మెరుగుపరిచే విధంగా కృషి చేస్తానన్నారు. రింగ్ రోడ్డు సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల కూడా వేశారు. అనంతరం ఊట్లపల్లి లో తుఫాను కారణంగా నిరాశ్రయులైన బాధితులతో మాట్లాడారు. వాళ్లని అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సందర్శించారు. వినాయకపురం డబ్బుతోగు గ్రామాల్లో పర్యటించి పంటలు నష్టపోయిన రైతులను కలిశారు. మళ్ళాయిగూడెం పండు వారి గూడెం గ్రామాల్లో పర్యటించి రైతులను పరామర్శించారు. నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రైతులతో అన్నారు. గ్రామాల్లోని తుఫాన్ కారణంగా వరదల్లో కొట్టుకు పోయిన రోడ్లను పరిశీలించారు. త్వరితగతిన మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోనన్నట్లు ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, పల్లెల రామలక్ష్మయ్య గౌడ్, ఎస్ కే ముబారక్, మొగుళ్ళపు చెన్నకేశవరావు, ఎంపీటీసీ వేముల భారతి, సర్పంచ్ అట్టం రమ్య, పల్లెల తరుణ్ తేజ, నండ్రు రమేష్, టైగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాశ్మీర్ రాజకీయాల్లో మార్పు రావాలి

**పండిట్లకు ఉద్యోగ,ఉపాధి కల్పించాలి**
**రాజకీయ స్వార్థ ప్రయత్నాలు తిప్పికొట్టాలి**
**పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

న్యూఢిల్లీ,డిసెంబర్11 ఆర్టికల్ 370పై సుప్రీం తీర్పుతో బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. మళ్లీ 370ని పునరుద్ద రిస్తామన్న వారిని రాజకీయంగా ఏకాకులను చేయాలి. కాశ్మీర్ రాజకీయాల్లో ముఫ్తీలకు, అబ్దుల్లాలకు సథానం లేకుండా చేయాలి. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను గండికొట్టారు.అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు. కాశ్మీర్ అంశలో హురియత్ నేతలతోనే పాక్ ఎల్లవేళలా చర్చిస్తున్నారు. ఇక 370 రద్దతో హురియత్ నేతలకు స్థానం లేకుండ ఆపోయింది. అలాగే అక్కడి నుంచి తరిమివేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. తాజాగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయంతో కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. హురియత్ నేతలు ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం హురియత్ నేతలు వ్యవ హరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. అతివాద హురియత్ నాయకుడు సయ్యద్ అలీషా గిలానీ తదితరులు విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటువాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరి పోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్ధికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకావం వచ్చింది. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. ఎలాగో అక్కడ అధికార భాగస్వామ్యాన్ని సాధించిన బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకున్న దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉన్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. ఇక్కడ శాంతి కోసం చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఇక్కడ తీవ్రవాదులు ఎగదోస్తూ చిచ్చు రేపుతున్నారు. రాజకీయ లబ్ధికి వీటిని ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటలతో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చగొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవ డం శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. దీనికి సుప్రీం ధర్మాసనం కూడా మద్దతు తెలిపింది.

# అడవిదొంగలపై ఆలస్యంగా చర్యలు

**ఇప్పటికే నష్టపోయిన సంపద ఎంతో?**

ఆదిలాబాద్,డిసెంబర్11 :అడవుల జిల్లా ఆదిలాబాద్‌ను అందిన కాడికి దోచుకున్నారు. అడవులను పూర్తిగా ధ్వంసం చేశారు. వన్యప్రాణులను ఇష్టం వచ్చినట్లుగా వేటాడారు. ఆదిలాబాద్ జిల్లా అంటే దట్టమైన దండకారణ్యంతో ఒకప్పుడు అడవుల జిల్లాగా పేరు ఉండేది. ఆకాశాన్ని ముద్దాడే టేకు వృక్షాలతో కనుచూపు మేర పచ్చని చెట్లతో, పక్షుల కిలకిలరావాల, చెంగుచెంగున ఎగిరే జింకలతో అహ్లాదకరంగా ఉండేది. స్మగ్లర్ల, వేటగాళ్ల ధన దాహానికి అటవీశాఖ అధికారుల అవినీతి, అక్రమాలు తోడవడం తో అడవి తల్లి నేలకొరగగా, వన్యప్రాణులు అంతరించిపోయే దుర్భర పరిస్థితి దాపురించింది. కవ్వాల్ అభయారణ్యంతోపాటు జిల్లాలోని ఇతర అటవీ ప్రాంతాల నుంచి టేకుతోపాటు ఇసుక, రాయి, మొరం అక్రమంగా తరలిస్తున్నారు. ఈ విషయం అంతా కింది స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలిసినప్పటికీ మామూళ్లు తీసుకుని మౌనంగా ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అటవీశాఖ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది అడవుల నుంచి అక్రమ కలప, ఇసుక, రాయి, వన్యప్రాణుల మాంసాన్ని తరలించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని ఆ వాహనాల నుంచి డబ్బులు తీసుకుని వదిలిపెట్టడంతోపాటు- ఇతర వాహనాల నుంచి కూడా ఎంతో కొంత ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజర్వు ఫారెస్టులో చెరువుల నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ పెంబి రిజర్వు ఫారెస్టులో చెరువులను నిర్మించారు. జిల్లా విస్తీర్ణంలో ఒకప్పుడు 40 శాతం ఉన్న అడవి ఇప్పుడు చాల తక్కువ శాతంలో ఉంది. జిల్లా నుంచి ప్రతి రోజు లక్షలాది రూపాయల విలువ చేసే టేకు కలప కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ అక్రమంగా తరలిపోతుంది. ఆదిలాబాద్ టేకు కలపకు ఇతర ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. కోట్లాది రూపాయల కలప అక్రమంగా తరలిపోతుంటే లక్షలాది రూపాయల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకుంటున్నా రు. జింక, దుప్పులు, అడవి పంది తదితర వన్యప్రాణులను వేటగాళ్ల హతమార్చి మాంసాన్ని కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో కలప స్మగ్లర్లు, వన్యప్రాణుల వేటగాళ్లు ఎవరూ, వారు ఎక్కడికి సరఫరా చేస్తున్నారనే విషయాలు అటవీశాఖ అధికారులకు తెలిసినప్పటికీ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పట్టించుకోడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ ప్రాంతంలోని 2 వందల ఎకరాల్లోని కోట్లాది రూపాయల విలువ చేసే టేకు వృక్షాలను గిరిజనులు పోడు వ్యవసాయం పేరిట నరికివేశారు. వందలాది ఎకరాల్లోని వేలాది టేకు వృక్షాలను నరికి అక్రమంగా కలపను ఇతర ప్రాంతాలకు ఇప్పటికే తరలించుకు పోయారు. అటవీ సంపద నాశనం కావడానికి కారకులైన ఆ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతు న్నారు. అడవిని, కవ్వాల్ అభయా రణ్యం నుంచి చిన్న కర్ర కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గతంతో పోలిస్తే భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు.

# కొమురవెల్లి మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, డిసెంబర్ 11 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో మల్లన్న క్షేత్రాన్ని, జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, స్వామి కృపతో తాను అద్భుత విజయం సాధించానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మొదటిసారిగా సోమవారం ఆయన కొమురవెల్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ గెస్ట్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జనవరి 7న జరిగే కొమురవెల్లి మల్లన్న కల్యాణోత్సవంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని, స్వామి వారి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, వసతుల పై త్వరలో ఆలయవర్గాలతో పాటు ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్‌ఎస్ సర్కారు పాలనలో కొమురవెల్లి మల్లన్న క్షేత్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. క్షేత్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న పనుల పై త్వరలో సమీక్ష జరిగి వాటిని సకాలంలో పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటునాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలారీ కీర్తన, జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, మల్లన్న ఆలయ మాజీ చైర్మన్లు మేక సంతోష్, గీస భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, సర్పంచ్ సార్ల లత తదితరులు ఉన్నారు.



# బీజేపీ, వైసీపీ కలిసి ప్రయాణం

విజయవాడ, డిసెంబర్ 11,కేంద్రంలోని బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు వ్యూహరచన చేస్తోందంటూ పొలిటికల్ సర్కిల్‌లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దేశంలో బీజేపీ గాలి మళ్లీ వీస్తుండటంతో దీన్ని క్యాష్ చేసుకోవాలంటే ముందస్తుకు వెళ్లడమే మంచిదనే ఒపీనియన్ ప్రధాని నరేంద్రమోడీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జరిగిన ఎన్నికల్లో బీజేపీ గాలి వీస్తోందని అలాగే అధికారం చేజిక్కించుకోని రాష్ట్రాల్లో మెరుగైన ఫలితాలు సాధించామని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో ముందస్తుకు ప్రధాని నరేంద్రమోడీ అండ్ టీం సై అంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ముందస్తుకు సై అంటే తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం ఏవిధంగా ఉండబోతుంది..? ముఖ్యంగా ఏపీలో వైఎస్ జగన్‌కు ముందస్తు ఎన్నికలు కలిసి వస్తాయా? అన్న ఆసక్తికర చర్చ పొలిటికల్ సర్కిల్‌లో జరుగుతుంది.భారతీయ జనతాపార్టీ బలహీన పడుతోందని.. కాంగ్రెస్ పుంజుకుంటుందని ఇటీవల కొంతకాలంగా జోరుగా ప్రచారం జరిగింది. కర్ణాటకతోపాటు ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని ఇక బీజేపీ పని అయిపోయిందని అంతా ప్రచారం జరిగింది. అనంతరం ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చింది. అంతేకాదు ఇతర రాష్ట్రాల్లో మెరుగైన ఫలితాలను సైతం సాధించింది. మరోవైపు కాంగ్రెస్ సైతం గతం కంటే పుంజుకుంటుంది. మెరుగైన ఫలితాలను సైతం సాధిస్తోంది. మారుతున్న రాజకీయసమీకరణాల దృష్ట్యా ముందస్తు దిశగా బీజేపీ జాతీయ నాయకత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ టీం ముందస్తుకు సై అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి రెండో వారంలోనే సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతుంది.బీజేపీ ముందస్తు ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి అనేదానిపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల మధ్య టఫ్ ఫైట్ నడిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బీజేపీ సైతం ఏమాత్రం తగ్గదని.. గట్టి పోటీ ఇచ్చే



ఛాన్స్ లేకపోలేదని తెలుస్తోంది. ఇక ఏపీ విషయానికి వస్తే వైసీపీ టీడీపీల మధ్య గట్టిపోటీ ఉంటుందని తెలుస్తోంది. అయితే అత్యధిక స్థానాలు తామే గెలుపొందుతామని వైసీపీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇటీవల జరిపిన సర్వేలలో తమకే అనుకూల ఫలితాలు వస్తున్నాయిని వైసీపీ చెప్తోంది. మె?త్తానికి ఏది ఏమైనప్పటికీ ముందస్తు ఎన్నికలపై మాత్రం వైసీపీ ధీమా మాత్రం ఉంది. ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తమను మళ్లీ ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని వైసీపీ బల్లగుద్ది మరీ చెప్తోంది.

## ప్రజలకు అండగా వుంటా ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఉట్నూర్ఉట్నూర్ మండల కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్ విజయం సాధించిన సందర్భంగా కేబి కాంప్లెక్స్ నుండి వినాయక చౌక్ వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమాన నాయకులు కార్యకర్తలు ఆదివాసులు నృత్యతో సందడి చేశారు.ఉట్నూర్ మండల కేంద్రంలో ప్రధాన వీధిలో ఉన్న భారీ ర్యాలీ నిర్వహించారు .ర్యాలీలో భాగంగా తెలంగాణ తల్లి ,అంబేద్కర్, జగ్జీవన్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ 500 రూపాయలకే గ్యాస్ అందిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. పేదల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే మొదట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.తొందరలో ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్లో స్థాపిస్తామని పేర్కొన్నారు. .ఆరు గ్యారెంటీలను, మేనిఫెస్టోను పక్కగా అమలు చేస్తామని తెలిపారు.నాకు ఓటు వేసి నాపై ఆదరణ చూపిన ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటా అని .ప్రతి ఒక్క సమస్యలు తప్పకుండా తిరుస్తా అని హామీ ఇచ్చారు.

## రైతుల పరామర్శ పేరుతో బాబు రాజకీయ పర్యటన: ఆమంచి



బాపట్ల: చంద్రబాబుకు వ్యవసాయంపై చిత్తశుద్ధి లేదని వైఎస్సార్‌సీపీ నేత ఆమంచి కృష్ణమోహన్ మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు హయాంలో క్రాఫ్ ఇన్సూరెన్స్ ఐదేళ్లకు రూ.కోటి ఇస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్లకే రూ. 30 కోట్లు ఇచ్చిందన్నారు.శవాలపై పేలాలు ఏరుకున్నట్లు చంద్రబాబు రైతులను పరామర్శించారు. రైతుల పరామర్శ పేరుతో చంద్రబాబు రాజకీయ పర్యటన చేశారని ఆమంచి కృష్ణమోహన్ మండిపడ్డారు.

## ఏపీ ఎన్నికల్లో షర్మిళ



విజయవాడ, డిసెంబర్ 11, తెలంగాణలో పదేళ్ల విరామం తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఏపీలోని ఆ పార్టీ శ్రేణుల్లోనూ కొత్త ఉత్సాహం నింపుతోంది. ఏపీలోనూ వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుతామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఆ దేశగా పార్టీని బలోపేతం చేయడంపై కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా త్వరలోనే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఏపీలో పర్యటించనున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అటు ఏపీ రాజకీయాల్లోకి వైఎస్ షర్మిల వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం కూడా జోరందుకుంది. ఏపీ కాంగ్రెస్‌లో ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని గత కొంతకాలంగా టాక్ వినిపిస్తోంది. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న షర్మిల.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడం తెలిసిందే. వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ కాబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ రాజకీయాల్లోకి షర్మిల వచ్చే అవకాశం ఉందని.. ఆమె వస్తే కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ఆహ్వానిస్తుందని అన్నారు.అలాగే త్వరలో ఏపీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పర్యటన ఉంటుందని వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు రాహుల్ గాంధీ త్వరలోనే విశాఖపట్నం రానున్నట్లు తెలిపారు.

## క్రీస్తు సంఘములు సంఖ్యలోనూ నాణ్యతలోను అభివృద్ధి చెందాలి : - బ్రదర్ . రొక్కాల నాగ బుజ్జి

తాడేపల్లిగూడెం డిసెంబర్ 1 తాడేపల్లిగూడెం : క్రీస్తు సంఘములు సంఖ్యలోనూ నాణ్యతలోను అభివృద్ధి చెందాలని తాడేపల్లిగూడెం 21 వార్డు క్రీస్తు సంఘము సువార్తికులు బ్రదర్. రొక్కాల నాగ బుజ్జి అన్నారు. దేవుని రాజ్య సువార్త సభ దేవుని అధ్యక్షత తాడేపల్లిగూడెంలో ఘనంగా జరిగింది. స్థానిక సువార్తికరాలు రొక్కాల ఆశీర్వాదం స్త్రీలకు ఉండవలసిన లక్షణములు గురించి వివరించారు. చింతపల్లి క్రీస్తు సంఘము సువార్తికులు బ్రదర్. ఎం. ఎంతో బాధ్యతగా రొక్కాల నాగ బుజ్జి చేస్తున్నారని కొనియాడారు. తాడేపల్లిగూడెం 21 వ వార్డు క్రీస్తు సంఘము ఆధ్వర్యంలో స్థానిక సంఘ సభ్యులు ఆర్థిక సహకారంతో మహిళలకు నూతన వస్త్రాలు , చీరలు , వృద్ధులకు దుప్పట్లు 45 మందికి అందజేయడం జరిగింది. గంజి సుగుణ ,సువార్తికులు రాజేంద్ర ప్రార్థన చేశారు. క్రీస్తు సంఘము విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీలో బీఆర్ఎస్ ఫ్యూచర్ ఏంటీ

విజయవాడ, డిసెంబర్ 11, ఏపీ బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఏంటి? కొద్ది నెలల కిందట పార్టీ అంటూ హడావిడి చేశారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో ఏపీలో పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఏపీలో ప్రధాన సామాజిక వర్గాలను టార్గెట్ చేసుకుంటూ.. పార్టీని విస్తరించాలని కేసీఆర్ భావించారు. అందుకు తగ్గట్టుగానే కొందరు మాజీ ఐఏఎస్‌అధికారులు పార్టీలో చేరారు. హైదరాబాద్ వేదికగా కీలక సమావేశాలు నిర్వహించారు. అయితే తాజాగా బీఆర్ఎస్ ఓటమితో ఆ నేతలంతా నైరాశ్యంలో మునిగిపోయారు.తెలంగాణ రాష్ట్ర సమితిగా ఉన్న తన పార్టీని భారత రాష్ట్ర సమితిగా కేసీఆర్ మార్చారు. ఏపీ తో పాటు ఒడిశా, మహారాష్ట్రలో పార్టీని విస్తరించాలని చూశారు. కొంతమంది నేతలను సైతం పార్టీలో చేర్చుకున్నారు. ఒడిశాలో అయితే మాజీ సీఎం గిరిధర్ గోమాంగో లాంటి నేతలను చేర్చుకొని పార్టీని విస్తరించాలని భావించారు. అయితే ఎందుకో అనుకున్నంత స్థాయిలో విస్తరించలేకపోయారు. ఇప్పుడు తెలంగాణలో ఓటమితో జాతీయ పార్టీగా విస్తరణ సాధ్యమేనా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.ఏపీలో జగన్ మిత్రుడు గా ఉన్నారు. చంద్రబాబుతో ఒక రకమైన సంవాదాన్ని పెంచుకున్నారు. ఇటువంటి తరుణంలో జగన్ కు మేలు చేయడం, జాతీయ పార్టీగా విస్తరించాలన్న ధ్యేయంతో ఏపీలో బీఆర్ఎస్ కార్యవర్గంతో పాటు కార్యాలయాన్ని సైతం ప్రారంభించారు. ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ ను నియమించారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, పార్థసారథి వంటి నేతలు సైతం బీఆర్ఎస్ లో చేరారు. కాపు సామాజిక వర్గంతో పాటు వెలమ సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసిబలం పెంచుకోవాలని ఆలోచన చేశారు. అది అంతిమంగా జగన్ కు ప్రయోజనం చేకూర్చుతుందని.. టిడిపి, జనసేన లకు నష్టం చేకూర్చుతుందని భావించి.. చాలా రకాల ప్రయత్నాలు చేశారు. ముఖ్యంగా జనసేన నేతలను టార్గెట్ చేసుకొని పార్టీలో చేర్చుకున్నారు. ఇప్పుడు తెలంగాణ ఓటమితో సీన్ మారింది.ఏపీలో దూకుడుగా పార్టీని ముందుకు తీసుకెళ్తారని భావించినా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి సానుకూలంగా లేదు. బీఆర్ఎస్ ఏర్పాటు సందర్భంగా విశాఖలో కానీ.. విజయవాడలో కానీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అటు మహారాష్ట్రలో సైతం కెసిఆర్ సభలు నిర్వహించారు. ఇంతలో తెలంగాణ ఎన్నికలు వచ్చాయి. బీఆర్ఎస్ కు ఓటమి తప్పలేదు. దీంతో తెలంగాణ రాజకీయాలపైనే కెసిఆర్ దృష్టి సారించాల్సిన అవసరం వచ్చింది. జాతీయ పార్టీ విస్తరణ అనేది అంత సాధ్యమయ్యే పని కాదని? ఆ భావజాలం నుంచి తప్పుకుంటేనే కెసిఆర్ తెలంగాణలో పార్టీని నిలబెట్టగలరన్న విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. అలా చేస్తేనే జాతీయ పార్టీలు సైతం మద్దతు తెలిపే అవకాశం ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## అక్రమ మైనింగ్ పై కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం మాజీ మంత్రి సోమిరెడ్డి



నెల్లూరు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరుగుతున్న సిలికా క్వాడ్జ్ స్టోన్ అక్రమ మైనింగ్ పై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే ఓబులాపురం ఐరన్ ఓర్ మధు కూడా మైనింగ్ స్కాంలను మించిన స్కాం నెల్లూరు జిల్లాలో జరుగుతుందన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి స్వగ్రామం పక్కనే కోట్లాది రూపాయల మైనింగ్ జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చేతకాకపోతే పసుపు కుంకుమ చీర గాజులు పంపుతాను కట్టుకొని ఆడంగులు వాడినని ఒప్పుకోవాలంటే మంత్రి కాకాని పై సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంటే నిద్రపోతున్నారా అంటూ ప్రశ్నించారు.

## తిరుమలలో జలదృశ్యం

తిరుమల, డిసెంబర్ 11,మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఏపీ తో సహా అనేక ప్రాంతాల్లో వానలు దంచికొట్టాయి. భారీ వర్షాలు కురవడంతో తిరుమలలో కొండ కోనల్లో వాగులు ఉప్పొంగాయి. దివి నుంచి భువి దిగి వచ్చినట్టు గంగమ్మ పరవళ్లు తొక్కింది. జాలువారే జలధారలతో తిరుమలలో జలదృశ్యం అబ్బురమన్పించింది. అల్లంత ఎత్తు నుంచి దూకిన జలధారలను చూసి భక్తులు పరవశించిపోతున్నారు. ఎడదెరిపిలేని వానలతో తిరుమలలోని ఐదు జలశయాలు నిండు కుండల్లా మారాయి. పాపవినాశనం డ్యామ్ , గోగర్భం ఆకాశగంగ, కుమారధార, పసుపుధార రిజర్వాయర్లలో నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరుకుందిప్రస్తుతం తిరుమల జలాశయాల్లో భారీగా నీరు చేరడంతో నిండుకుండను తలపిస్తున్నాయి. ఐదుకు ఐదు రిజర్వాయర్లో నీటి మట్టం గరిష్ట స్థాయిలో వుంది. మరో ఏడాది వరకు తిరుమలకు ఇక నీటి ఎద్దడి అనే ప్రసక్తే ఉండదన్నారు టీటీడీ వాటర్ వర్క్స్ అధికారులు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ,అధికారులతో కలిసి తిరుమల జలశయాలను సందర్శించారు. ఇదంత ఏడుకొండల వాడి కరుణా కటాక్షమన్నారాయన.రోజు రోజుకు కొండంత రద్దీ పెరుగుతోంది సరే రానున్న రోజుల్లో తిరుమల అవసరాలకు సరిపడ నీరు ఎలా? అనే అంశంపై ఇటీవలే టీటీడీ బోర్డులో చర్చ జరిగింది. నీటి ఎద్దడిని అధిగమించేలా కండలేరు రిజర్వాయర్ నుంచి తిరుమలకు నీటిని పంపింగ్ చేయాలని సమావేశంలో చర్చించారు. కానీ కాగల కార్యం కలియుగ దైవం అనుగ్రహంతో తీరిందన్నారు భూమాన. నవంబరు 23న ప్రారంభించిన శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ఫలితమే ఈ జలకళ అన్నారాయాన.ఔను.. ఈ నెల 3న కుండపోతగా కురిసిన వానలతో తిరుమల జలాశయాలు ఇలా నిండుకుండల్లా మారాయి.

## చింతపల్లిలో 11, అరకులో 12.3 డిగ్రీలు

అల్లూరి,అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా పొగమంచు దట్టంగా కురుస్తోంది. ఉదయం 9 గంటల వరకు పాడేరు, చింతపల్లి, అరకు లోయ ప్రాంతాల్లో మంచుతెరలు వీడటంలేదు. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో 15.5 డిగ్రీలు నమోదు కాగా ఆదివారం 4.5 డిగ్రీలు తగ్గి 11 డిగ్రీలు నమోదైంది. అరకులోయ కేంద్ర కాఫీ బోర్డులో 12.3 డిగ్రీలు, పాడేరు మండలంలోని మినుములూరు కేంద్ర కాఫీ బోర్డు వద్ద 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు కాఫీబోర్డు వర్గాలు తెలిపాయి. ఆయా ప్రాంతాల్లో సాయంత్రం నుంచి చలిగాలులు విజృంభిస్తున్నాయి. ?జిల్లా వ్యాప్తంగా చలిగాలుల తీవ్రత ఉన్నప్పుటికీ మంచు అందాలను తిలకించేందుకు పర్యాటకులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు భారీగా తరలివచ్చి అందాలను వీక్షిస్తూ పరవశిస్తు న్నారు.చింతపల్లి మండలంలోని లంబసింగిలోని చెరువులవెనం, పాడేరు మండలంలోని వంజంగి హిల్స్, హుకుంపేట మండలంలోని సీతమ్మకొండ, అరకులోయ మండలంలోని మాడగడ హిల్స్ ప్రాంతాలకు వేకువజామునే చేరుకుని పొగమంచు, సూర్యోదయం, మేఘాల అందాలను వీక్షిస్తున్నారు.

## ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

రామచంద్రపురం కార్తీక మాసం ఆఖరి సోమవారం పురస్కరించుకొని దక్షిణ కాశీగా పిలవబడే ద్రాక్షారామం శ్రీ మణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు. వేకువ జాము నుంచే భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించు కుంటు ధిపారద చేసుకుంటున్నారు పంచరామ క్షేత్రమైన ద్రాక్షారామానికి కార్తీక మాసంలో వేలాదిగా భక్తులు తరలివస్తుంటారు. సోమవారం రోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్స్ ఏర్పాటు చేసి ఉచిత దర్శనాలు కల్పస్తున్నారు అదేవిధంగా 50 రూపాయలు వంద రూపాయలు దర్శనాలను కూడా ఆలయ అధికారు లు భక్తులకు కలగజేశారు. పిల్లలకు ఉచితంగా పాలు పెద్దలకు తాగునీరు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు న్నారు.భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి టీ తార్కేశ్వరావు వెల్లడిస్తున్నారు.

## పొలాలను ధ్వంసం చేసిన ఏనుగుల గుంపు

చిత్తూరు చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో 14 ఏనుగుల గుంపు పంట పొలాల్లోకి స్వైర విహారం చేశాయి. ఆదివారం రాత్రి సుమారు 7 గంటల నుంచి అర్ధరాత్రి వరకు మండలంలోని దానమయ్యగారిపల్లి, కుమ్మరిమడుగు, మిట్టూరు,నక్కనపల్లి, మోట్లపల్లి గ్రామ పంట పొలాలలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు చేతికి వచ్చిన పంటలను నాశనం చేసాయి. లక్షల విలువ చేసే పంట పొలాలను పోగొట్టుకున్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోకి చోరబడుతున్నటువంటి ఏనుగుల గుంపు కారణంగా భయంతో రాత్రిపూట కంటిమీద కునుకు లేకుండా నిద్రిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు.సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఏనుగుల మందను తరిమే ప్రయత్నంలో విఫలం అయ్యారు. ఉదయం తిరిగి అడవిలోకి ఏనుగుల గుంపు వెళ్లిపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రజా విశ్వాసాన్ని వమ్ము చేయను

రామగుండం ,తనపై నమ్మకంతో భారీ మెజార్టీ తో గెలిపించిన రామగుండం ప్రజల రుణం తీసుకుంటానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి రామగుండంలో పర్యటించిన మక్కాన్ సింగ్ కు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ స్వాగతం పలికారు. నియోజక వర్గ పరిధిలోని బసంత్ నగర్, అంతర్గాం, రామగుండం, గోదావరిఖని పట్టణ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు చేసిన అన్యాయాలు, అక్రమాల నుండి ప్రజలను విముక్తి చేస్తానని తెలిపారు. రామగుండం నియోజకవర్గ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర.. కిట్లు పంపిణీ



కోసిగి, డిసెంబర్11(విభారె న్యూస్) మండల కేంద్రమువైన కోసిగి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ మురళీమోహన్ రెడ్డి సోమవారం నాడు క్రీడాకారులకు ఆడదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జరుగనున్న ఆడుదాం ఆంధ్రలో పాల్గొనేందుకు పేర్లు నమోదుకు ఈనెల 13వ తేది వరకు అవకాశం ఉందని,క్రికెట్, వాలీబాల్, ఖోఖో,కబ్బడి,బాడ్మింటన్ వంటి ఆటలు ఉంటాయని,ఈనెల 15 నుండి 19వరకు 6రోజుల పాటు సచివాలయం స్థాయిలో,ఈనెల 21నుండి జనవరి 10వరకు 26రోజుల పాటు మండల స్థాయిలో ఆటలు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. పురుషులు, మహిళలు పాల్గొనే ఆటలను ఎంపిక చేసుకున్నవారు ఆయా సచివాలయ అధికారులను సంప్రదించాలని, గ్రామీణ క్రీడాకారులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆనంతరం నాయకుల చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు, మహంతేష్ స్వామి,షౌఖత్ అలీ, మాణిక్యరాజు,బుళ్ళి నరసింహులు, హోళగుంద కోసిగయ్య,బసిరెడ్డి, ముకుంద కృష్ణమూర్తి,దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, కాంట్రాక్టు నాగరాజు,సోఫీ,అగసనూరు ఉలిగయ్య,ముగలదొడ్డి సోమేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద వారి కోసమే సంక్షేమ పథకాలు కౌన్సిలర్ సావిత్రమ్మ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 11- పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలు అని కౌన్సిలర్ తూర్పు నాటి సావిత్రమ్మ పేర్కొన్నారు . సోమవారం 38వార్డులో కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో . మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ హజరు అయ్యారు .ముందుగా సచివాలయ కన్వీనర్లుగృహ సారథులు, నాయకు లు,కార్యకర్తలతో కలిసి వార్డు సచివాలయంకు చేరుకొని డిబిటి - నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరించారు . . ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు. వైసీపీ ఇన్ చార్జ్ రమణ . కౌన్సిలర్ సావిత్రమ్మ . వైసీపీ నాయకులు, సచివాల యకన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్ర ను బహిష్కరించిన కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 11-నంద్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు చేపట్టిన విజ్ఞాన యాత్రను 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ బహిష్కరించారు. తన వార్డులో జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించక పోవడం పై, స్థానిక కౌన్సిలర్ అయిన తనను పిలువక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అధికారుల చర్యలకు నిరసనగా తాను కౌన్సిలర్ల విజ్ఞాన యాత్రను బహిష్కరిస్తునట్లు శ్యాం సుందర్ లాలు వెల్లడించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర వార్డులలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు పిలిచే అధికారులు తన వార్డులో జరిగే కార్యక్రమాలకు ఎందుకు పిలువలేదని అధికారులను ప్రశ్నించారు. ప్రతిపక్ష, స్వతంత్ర కౌన్సిలర్ లకు ప్రోటోకాల్ వర్తించదా ని ప్రశ్నించారు. ఉద్దేశ్య పూర్వకంగానే తనను పిలువలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విజ్ఞాన యాత్ర పేరుతో కౌన్సిలర్ కు చేపట్టిన టూర్ ను తాను బహిష్కరిస్తునట్లు తెలిపారు. కౌన్సిల్ లో తీర్మానించిన వాటికే దిక్కు లేదు... కేరళ లో జరిగిన సలీడ్ వెస్ట్ మేనేజ్మెంటూ, అక్కడ అభివృద్ధిని చూసి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మరని కేవలం విహార యాత్ర కోసం అభివృద్ధి ని సాకు చూవుతున్నారని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.



# పోలీసు స్పందనకు 71 ఫిర్యాదులు

## జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 11-నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదిదారుల నుంచి 71 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో ఎక్కువగా అత్తరింటి వేదింపులు,అన్నదమ్ముల ఆస్థితగాదాలు ,సివిల్ ఫిర్యాదులు మొదలగునవి ఉన్నాయని తెలిపారు. . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి .వెంకటరాముడు ,స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జె.వి సంతోష్ ,నంద్యాల తాలూకా సీఐ దస్తగిరి బాబు ,సీఐ సూర్యమౌళి ,ఎస్సై లు హరినాథ్ రెడ్డి ,జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్ల సమస్యలపై ధర్నా




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 11-ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు నంద్యాల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీల లో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ మరియు పర్మినెంట్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు స్కూల్ స్వీపర్సు డ్రైవర్స్ టాయిలెట్ వర్కర్స్ సమస్యల పరిష్కారానికై ఈ నెల 27 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలన్నీ సమ్మెలోకి పోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చనిపోయిన వారి కుటుంబంలో 60 సంవత్సరములు దాటిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాముడు మస్తానయ్య మంగమ్మ మద్దయ్య లక్ష్మయ్య జయమ్మ ఎస్తేరమ్మ రాణి మద్దయ్య తదితరులు కార్మికులు పాల్గొన్నారు .

# నంద్యాల జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి : సిపిఐ జిల్లా నాయకులు డిమాండ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 11-రాష్ట్రంలో తుఫాను కరువు నష్టాలను జాతీయ ఇపత్తులుగా పరిగణించాలని నంద్యాల జిల్లాలో డోన్ ప్యాపిలి లతోపాటు గుర్తించిన పది కరువు మండలాలగా ప్రకటించాలని కోరుతూ ఈనెల 14వ తేదీ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ. సిపిఎం. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలుగుదేశం కాంగ్రెస్ ప్రజా సంఘాలు పిలుపునిచ్చారు .సోమవారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో రాష్ట్రంలో తుఫాన్ కరువుతో అల్లాడిపోతున్న రైతులు ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సంఘం జిల్లా కో కన్వీనర్ జి సోమన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి . సుంకయ్య. సిపిఎం పట్టణ కార్యదర్శి పి నరసింహులు. సిపిఐ పట్టణ కార్యదర్శి. కె. ప్రసాద్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతలయ్య. తెలుగుదేశం పార్టీకి పట్టణ కార్యదర్శి సోహెల్ రానా. సిపిఐ. ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్ఎండీ. రఫీ. ఏఐఎన్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి.. ఇన్సాఫ్ రాష్ట్ర సమితి సభ్యులు. జిలాని భాష. సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్. పాల్గొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి తుఫాను కరువు కాటకాలతో ఇబ్బంది పడుతున్న రైతులను ప్రజలను ఆదుకోవాలని కోరుతూ ఈనెల 14 కలెక్టర్ కార్యాలయం జరిగే ధర్నాలో రైతులు ప్రజలు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విష్ణుకుమార్. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రి స్వామి. తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు సుధాకర్. చిపియ నాయకులు కరీం భాషా. సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జెండా తప్పక ఎగరేస్తాం....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 11 ప్యాపిలి పట్టణంలో 9వ వార్డు నందు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కమతం కాటమయ్య, మాజీ ఎంపిపి ఆర్. ఈ. రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులకు నెలకు జీతాలు సారిగా ఇవ్వకపోవడంతో ఒక ఉపాధ్యాయుడు నా చావుకి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నంచాడన్ని దీన్ని బట్టి చూస్తే వైసీపీ ప్రభుత్వ పాలన ఎంత చెత్తగా సాగిస్తుందో అర్థమౌతుందని అన్నారు. ఉపాధ్యాయులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి తెచ్చిన తొలి ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కే దక్కిందని . గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రం ఎన్ని ఇబ్బందులు ఉన్నా నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగస్తులకు జీతాలు సరైన సమయంలో ఇచ్చేవారని. రాష్ట్ర ప్రజలు ఈ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండాను తప్పుక ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖాజా పీరా,బీసీ కమిటీ నాయకులు నాగేంద్ర,ప్యాపిలి మండలం ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ప్రిన్సిపాల్ మధు, చల్లా వీరా, మల్లి, రాజు,బాల్ రెడ్డి, బ్యాంకు శ్రీను, మధు,డిష్ శ్రీను, మద్దన్న, శ్రీనివాసులు, సూరి పుల్లయ్య తదితరులు.

# సమ్మెతో నైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలి... సిఐటియు

విభారే న్యూస్ డోన్ మాప్రతినిధి :-అంగన్వాడీల సమస్యలపై గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నేటి నుండి జరిగే నిరవధిక సమ్మెతో నైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. షేబారాణి,నాయకురాలు సులోచన,సిఐటియు జిల్లా కార్యదర్శి టి. శివరాం,మండల అధ్యక్షుడు పి. రామాంజనేయులు,ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు డిమాండ్ చేసారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో అంగన్వాడీలను ఉద్దేశించి వారు మాట్లాడారు. గర్భవతులు ,బాలింతలు,సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు అనేక సేవలు అందిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుకనీస వేతనాలు కూడా చెల్లించడం లేదని. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్,డీజల్,గ్యాస్,ఆర్టీసీ,రైల్వే ధరలు పెరుగుతూ




ఉన్నాయని,వేతనాలు మాత్రం పెరగడం లేదని. అంగన్వాడీ వర్కర్లు మినీ వర్కర్లు,హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందని. అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. తెలంగాణా కంటే రూ. 1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదని,2022 లోనే సుప్రీంకోర్టు అంగన్వాడీలకి గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చిందని మన రాష్ట్రంలో గ్రాట్యూటీ అమలు చెయ్యటం లేదన్నారు. గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదని. ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్వాడీలకి అమలు చెయ్యటం లేదన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్ల తెచ్చారని. ఫోన్లు సక్రమంగా పని చెయ్యటం లేదని,ఏజెన్సీ,మారుమూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్ ఉండటం లేదని. దీని వలన అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురి అవుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు దశలవారీగా అనేక రకాలుగా ఆందోళనలు చేసినా అధికారులతో చర్చలు జరిపినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో డిమాండ్ల పరిష్కారం కోసం డిశంబర్ 12 నుండి సెంటర్లని మూసివేసి నిరవధికంగా సమ్మె చేయాలని అన్ని కార్మిక సంఘాలు నిర్ణయించాయి అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి జరుగుతున్న నిరవధిక సమ్మెలో ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్, ఆయా పాల్గొని నిరవధిక సమ్మెతో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190